


అప్పల నరసింహం సాహసం

"సంఘ సంస్కర్త"

ఆంధ్రదేశమునకు ఉత్తరంగా రాళ్లపల్లి అనే కుగ్రామం ఒకటి కలదు. పూర్వం ప్రఖ్యాతిచెందిన పట్టణాలలో ఒక పైనట్లు చారిత్రాత్మకాధారము లున్నవని ఆవూరిప్రజ లంటారు. నిజమేమైనా నేను మాత్రం పల్లెటూరనియే చెప్పగలను. అయితే ఒకవిశేషం. ఈ ప్రపంచకంలో మానవుని జీవితయాత్ర సుఖంగా జరగటానికి ఎన్ని సౌకర్యములు కావలెనో అన్నీ ఆవూరిలో ఉన్నవి. పైన వర్ణాశ్రమధర్మం చక్కగా పాటిస్తారు. పరస్పరహక్కు స్వాతంత్ర్యములకు నిరోధము కలుగకుండా స్వోదరపోషణ జరుగునట్లును, ప్రజాసౌఖ్యం వెంపొందేటట్లును ఎవరినిర్ణీతవిధులను వారు చేస్తూఉంటారు. ఇట్లా వ్యక్తిసంతుష్టి చేకూరేటట్లు ఎవరిమట్టుకు వారు ప్రవర్తిస్తూఉన్నా, బహిఃప్రపంచానికి వారికి ఏవిధమైన సంబంధము లేదు.

రాళ్లపల్లిలో బ్రహ్మయ్యగారని ఒక నియోగిగృహస్థు కలడు. ఆవూరిలో లౌకిక వ్యాపారాలేవివచ్చినా బ్రహ్మయ్యగారి సలహా లేనిదే ఎవ్వరు ఏపనియు చేసేవాడుకలేదు. ఆవూరికి ఆయన కరణం కాదు. గాని కరణంకంటెకూడా బ్రహ్మయ్యగారికే ప్రతిపత్తి యెక్కువ. చాలారోజులవరకు, ... ఆయనకు సంతానం లేదు. ఆకారణం... పుణ్యక్షేత్రదర్శనార్థం ఆంధ్రదేశంలో యా... చేసారు. ఏకారణంచేతనైతేనేమి యా... చేసిన పణ్ణర్థం దాటకుండానే బ్రహ్మ... గారికి పుత్రసంతానం కలిగింది. కుర్రవా... అప్పలనరసింహం అని నామకరణం చేసి... లేకలేకపుట్టినవాడు గనుక కొడుకుని ... గారాబంగాను ఏయేపూట శాస్త్రసమ్మత... యేయేకార్యములు చేయవలెనో అవన్నీ... జరుపుచు పెంచుచున్నారు. అప్పలనరసిం... మునకు శైశవం దాటింది. ఐదవయేట ... గా ఐదవనెల ఐదవరోజున అక్షరాభ్యా... చేసారు. దైవకటాక్షంవల్ల ప్రసాదింపబ... వానికి విద్య కేమిలోటుగనకను? సహా... లందరికంటె వేయిరెట్లు ఎక్కువ తెలివి... ఉండి శ్రద్ధాభక్తులతో విద్యనభ్యసిస్తున్నా... పండ్రెండేళ్లు వచ్చేసరికే ఆవూరిలో ఉ... చదువు పూర్తిఅయిపోవటంచేత ఇంటిదగ్గ... కూర్చొనవలసిన అవస్థ వచ్చింది. అటువం... కుశాగ్రబుద్ధిని సోమరిగా ఉంచటం బ్రహ్మ... య్యగారికి ఇష్టం లేదు. ఏదైనా ఉన్నతవిద్య ఉన్నపట్నానికి పంపుదామంటే కొడుకునివిడిచి...

...టం కష్టం. తుదకు విజయనగరం పంపించ... నిశ్చయించారు. ఎందుకంటే అక్కడ ...రబంధువున్నారా ... ఇదివరలో ...రంగా ఉన్నారు. ... వచ్చినప్పుడు అప్పలనరసింహం ...విశేషాలు కనిపెట్టి విద్యకోసం విజయ...రం పంపమని చెప్పుచూవుసారులు బ్ర...హ్మయ్యగారితో అన్నారు. అందుచేత విజయ...రం పంపితే పిల్లవాడు సోమశేఖరంగారి ...ఆజ్ఞలలో ఉండటానికి వీలుండటంచే ...ఒంటరిగా ఉంటాడన్న దిగులుండదని బ్ర...హ్మయ్యగారనుకున్నారు.

ఆనాటిరాత్రి భోజనానంతరం బ్రహ్మ...య్యగారు ఈసంగతిని భార్య రంగమ్మగారితో చెప్పారు. అసలే ఆడది; పైగా కొడుకును విడిచి ఉండటం ఏమిటో ఇదివరకు ఎరుగదు.



"దగ్గరనున్న అప్పలనరసింహమును ఒడిలోకి ఈడ్చుకొని అతని తలను దువ్వుచు జాలిగొలుపు చూపులతో బ్రహ్మయ్యగారివైపు చూచింది."

అందుచేత బ్రహ్మయ్యగారిమాట వినగానే ఘొల్లుపోయింది. లోలోపల పుట్టుచున్న భావాల్ని పైకిచెప్పుదామంటే నోరు రాలేదు. కాని బాష్పరూపమున అవి పైకి పొంగివచ్చినవి. దగ్గరనున్న అప్పలనరసింహామును ఒడిలోకి ఈడ్చుకొని అతనితలను దువ్వుచు జాలిగొలుపుచూపులతో బ్రహ్మయ్యగారి వైపు చూచింది. ఆయనకును గుండె నీరైంది. కాని బ్రహ్మయ్యగారు ధైర్యం తెచ్చుకొని. విద్య లేని పురుషుడు వ్యర్థమని విజయనగరంలో సోమశేఖరంగారు పిల్లవాణ్ణి తమకంటెకూడా ఎక్కువగా చూస్తారని, విద్యానంతరం అప్పల నరసింహమునకు ఏ లోటునూ ఉండదని లేకపోతే జడ్డియో అవునని చెప్పి భార్యను ఒప్పించారు.

జ్యేష్ఠశుద్ధ త్రయోదశినాడు అప్పలనరసింహం ప్రయాణం. ఆనాటికి రంగమ్మగారు కొడుకుకు ఇష్టమైన పిండివంటలు చేసి అతను పట్టుకొనివెళ్లటకు ఒక తాటాకుబుట్టలో వేసి కట్టింది. శుభ్రంగా తలంటి స్నానం చేయించి ఇష్టాన్నతృప్తిని చేసి వెయ్యేళ్లు ఆయుస్సు ఉండునట్లు యం. ఏ., బి.ఎల్., పాసు అవునట్లు దీవించింది. బ్రహ్మయ్యగారు కొడుకు ఒంటరిగా ఉండబోతున్నాడు కనుక గురువులయెడల, పెద్దలయెడల అందులో ముఖ్యంగా సోమశేఖరం గారియెడల మర్యాదతో మెలగవలయునని, శ్రద్ధాభక్తులతో పాఠములను చదువుకొనుచు,

డబ్బును అనవసరంగా ఖర్చుచేయక, అవసరమైనవానికి లోటుచేయకుండా వాడుకోవలెనని యు మొదలైన హితవాక్యాలను బోధించి, ఆనాడే విజయనగరం వెళ్ళుచున్న సుబ్బారావధాన్లుగారితో అప్పలనరసింహామును పంపిశారు.

మర్నాడు ఉదయం 8 గంటలకు అప్పలనరసింహం సోమశేఖరంగారియింటికి వెళ్లాడు. అతన్ని చూడటంతోనే సంతోషంతో సోమశేఖరంగారు ఎదురుగావచ్చి ఇంటిలోకి తీసుకువెళ్లారు. సోమశేఖరంగారిభార్యకూడా అప్పలనరసింహామును ఆదరభావంతో ఆహ్వానించింది. వారిద్దరికంటె వారికూతురు సుశీలకు అప్పలనరసింహామును చూడటంతోనే అమితానందం కలిగింది. అన్నదమ్ములుగాని అక్కచెల్లెళ్లుగాని లేకపోవటంచేత ఒంటరిగా ఉంటున్న సుశీలకు అప్పలనరసింహం యెడల స్నేహభావం కలిగింది. అప్పటికి సుశీలకు సుమారు పదేళ్లుంటును. 5-వ తరగతి చదువుతున్నది. ... సుల్లోన్న లోను పెద్దవాడైన అప్పలనరసింహాము ఆటపాటలలోనూ తోడుగాను, చదువులో గాను దొరుకుతాడని ఉత్సాహంతో ఉప్పొంగింది. సోమశేఖరంగారు అప్పలనరసింహాము ను 7-వ తరగతిలో చేర్పించారు. కొద్దిరోజులకే ఉపాధ్యాయులకు ఇతడు తెలివైనవాడన్న అభిప్రాయం పడింది. అతన్ని క్లాసుకు మానిటరుగా వేసారు. పరీక్షలో ఎప్పుడు మొదటిమార్కు అతనికే వచ్చుచుండేవి. ఉపాధ్యాయులు అప్పలనరసింహం తెలివిని మెచ్చి సోమశేఖరంగారితో పొగిడుతూయుండేవారు. సుశీల అదివిని చక్కని స్నేహితుడు దొరికినందుకు మరీ సంతోషించేది. చదువులో తనకు తెలియని ప్రతివిషయమును అప్పలనరసింహామును అడిగి గ్రహించి అతని తెలివితేటలకు అబ్బురపడుతూ ఉండేది.

పాఠశాలనువిడిచి ఇంటనున్నపుడు సుశీలా అప్పలనరసింహాములిద్దరు ఎప్పుడు ఒకచోట ఉండేవారు. సోమశేఖరంగారు, భార్య వీరి పొత్తు చూచి సంతోషించుచు ఉండేవారు.

రోజులు జరిగిన కొలది వీరి స్నేహము వృద్ధిచెందుచున్నది. సుశీల అప్పలనరసింహామును విడిచిపెట్టుట లేదు. వారిద్దరు మాట్లాడుకొనుచుండగా ఎవరైనాపిలిస్తేవారిమీద

"చదువులో తనకు తెలియని.........అబ్బురపడుతూ ఉండేది"

సుశీల కోపంచేసేది. అప్పలనరసింహాము సుశీలకు యింటికి వెళ్లేటప్పుడు ఒక్కొక్కసారి అతనితో రాలేక ఏడుస్తూఉండేది. ...లు లేనప్పుడు ఏమియు తోచక పిచ్చిదానివలె ఆరోజు తెల్లవారగడిపేది. అప్పలనరసింహామునకుకూడా అలాగునే ఉండేది.

అప్పలనరసింహాము సోమశేఖరం గారి యింటికి వచ్చి సుమారు సంవత్సరములు దాటింది. ఆకాలంలో సుశీలా అప్పలనరసింహాములైన మొదట అంకురించిన అవ్యాజస్నేహభావం క్రొత్తరూపం దాల్చింది. సుశీల కిప్పుడు 13 సంవత్సరములు. అప్పలనరసింహామునకు 15 ఏళ్లు దాటినవి. వయస్సుతోపాటు సంబంధ...కూడ మార్పుచెందినది. అనగా ఇద్దరికి విరుద్ధభావము పుట్టినదని కాదు. మొదట నిరాకారమై ప్రథమసందర్శనముననే ఏర్పడి బాలికుని చెట్టువలె పెరిగినమైత్రి ఇప్పుడు ప్రేమక్రింద మారినది. ఈమార్పుతో పూర్వపు పరిచితి కొంత తగ్గినది. అవయవసౌభాగ్యాంగలపిల్ల పెండ్లియీడు వచ్చినతరువాత, బాలుడైనను సుందరాకారుడైన పెరవానిదగ్గర చనువుగా మసలుటకు జంకుట సహజమే. వెనుకటివలె చదువునేర్చుకోటానికి అప్పలనరసింహందగ్గరకు రావటం మానేసింది. కారణం అతనుకూడా గ్రహించి సుశీలతో తరుచుగా మాట్లాడటం లేదు. అతనికిమాత్రం మాట్లాడటం తప్పుకాదని గట్టినమ్మకం వుంది. కాని లోకానికి వెరచి ఏమినిందవస్తుందో అని భయపడుచున్న సుశీలకు నొప్పి కలగచేసినవాడవుతానేమో అన్నసందేహంచేత తాను కూడా ముక్తసరుగా ఉంటున్నాడు.

ఇలా కొన్నాళ్లు గడిచినవి. మూడేళ్లు ఎప్పుడు కలసికొండా వుండని కారణంచేత అప్పలనరసింహామునకు సుశీలకు దూరంగా వుండటం కష్టంగా వుంది. ఎప్పుడో ఒకసారి ఆమెను కలుసుకొని తనమనసులో ఏర్పడి ఏర్పడకుండా ఉన్నభావాల్ని ఆమెతో చెప్పవలెనని అతనికి ఆశ మెండుగా వుంది. ఒకనాడు సోమశేఖరంగారు భార్య అక్కడ్లు వారిచుట్టాలెవరో పోయినారంటె పరామర్శ చేయటానికి వెళ్లారు. సుశీల ఇంట్లోనే ఉన్నది. ఆరోజున అప్పలనరసింహం కాలేజీనుంచి ఒకగంట ముందు వచ్చాడు. దొడ్లో జామ చెట్టుక్రింద కాయలుకోస్తూ సుశీల నిలుచున్నది. ఇంట్లో ఆమెతల్లిదండ్రులు లేనట్లు కనిపెట్టి అప్పలనరసింహం దొడ్లోకి వెళ్లాడు. ఆస్థితిలో అతన్ని చూడగానే ఆమె కేమి తోచక అటునిటు బెదిరిబెదిరి చూచింది. ఆమెఖంగారు కనిపెట్టి "నేను పూర్వపు అప్పలనరసింహామునే" అన్నాడు. ఆమాట విని సుశీల తలవంచుకొని లోపల నవ్వుకుంది. అప్పలనరసింహాము కడుపులోఉన్నది చెప్పేద్దామన్న ఊహతోనే వచ్చాడు; కాని, ఆమెను సమీపించేటప్పటికి నోట మాట రాలేదు. ఇద్దరు ముగ్ధులై 3 నిమిషాలున్నారు. ఎలాగైనా మగవాడుగనక అప్పలనరసింహం ధైర్యంచేసి—"సుశీలా! నీలో మార్పుకు కారణం నాకు బోధపడలేదుసుమా" అన్నాడు.

ఆమె కొంచమూరకొని "జోస్యపడ [illegible] వటానికి ఇదేవన్నా లెఖల ప్రాబ్లెమా ఏమి [illegible]?" అన్నది.

వెనుకటి కోరణిలో మార్కులు [illegible] నను సంతోషించి "ఈమధ్య నాకు మాథ్స్ మాటిక్సు బాగా వస్తోంది. మొన్న పరీక్షలో 50 మార్కులుకూడా వచ్చాయి. ఇంతకు నే చెప్పబోయే దేవిటంటే నాకు జోస్యమని విషయం లెఖల ప్రాబ్లెము కాదని అసలు విషయమును వ్యంగ్యముగా సూచించాడు.

తను వేళాకోళమునకు అన్నదానిని అప్పలనరసింహం తప్పుగా అర్థముచేసుకొన్నా

[illegible] కారణం శీఘ్రంగా చెప్పకపోతే [illegible] వస్తుందేమో [illegible] భయపడి నమ్రతతో "ఏవ [illegible] కొనకాని [illegible] లు ఉన్న మీ [illegible] వలెనని [illegible] విన్నాను. అప్పు..."

"[illegible]! అయితే ఇదంతా [illegible] మిటి?" అని వెనుకకు చూడగా సోమశేఖరంగారు వాకిట [illegible] తలుపు తెరుస్తున్నారు. ఇక అక్కడ [illegible] భావ్యం కాదని అప్పలనరసింహం [illegible] పునందుగుండా వాకిట్లోకి వస్తాడు.

సోమశేఖరంగారు తన కూతురికి అప్పలనరసింహం [illegible] వాడవుట యేకాకుండా వారి

"ఏమిటో! అయితే ఇదంతా సిగ్గా ఏటి?"


[illegible] అన్యోన్యము [illegible] కూడా [illegible] గ్రహించారు. [illegible] అప్పల నరసింహము [illegible] తెలుపుచు బ్రహ్మయ్యగారికి [illegible] సోమశేఖరంగారు [illegible] యని ఆ [illegible] ప్రకటించారు. అందుకు బ్రహ్మయ్యగారు వారి అనన్యమైన [illegible] జవాబును పంపారు. [illegible] బ్రహ్మయ్యగారు [illegible] సంస్కర్తతో వియ్యమొందుట వారికి సహజముగ రుచించదు. ఊరివారెవ్వరైనను వారిని ఒప్పింతురనుకొందమా బ్రహ్మయ్యగారున్నది వర్తమాన పరిస్థితులతో సంబంధములేనిపూర్వపు పక్కా అగ్రహారం. అప్పలనరసింహమును సోమశేఖరంగారి యింట్లో ఉంచటం ముప్పని భావించారు. వెంటనే విజయనగరం వెళ్లి అప్పల నరసింహం ఉపాధ్యాయులతో సంప్రతించి కుర్రవాడిని కాలేజీహాస్టలులో చేర్పించి భయముచెప్పి బ్రహ్మయ్యగారు వెళ్లిపోయినారు.

అప్పల నరసింహమునకు తండ్రి చేసిన ఏర్పాటు లేమి రుచించలేదు. కాని ఎదురు చెప్పటానికి ధైర్యం చాలిందికాదు. హాస్టలులోనే కాలం వెళ్లబోస్తున్నాడు. సోమశేఖరంగారియిల్లు వదలినాకన్నమాటేకాని సుశీలను మరువలేదు.

అప్పలనరసింహము సరిగా 20 సంవత్సరాలు వచ్చేసరికి బి. యే. పరీక్షకు వెళ్లాడు. వేసంగి సెలవులు యిచ్చారు. హాస్టలునుంచి పిల్లలందరు ఎవరియిళ్లకు వారు పోవటానికి ప్రయత్నాలు చేసుకుంటున్నారు. కాని అప్పలనరసింహమునకు యింటికి వెళదామన్న ఉత్సాహం ఉన్నట్లు కనుపించదు. ఒకటిరెండు [illegible] తీవ్రంగా ఆలోచించాడు. [illegible] వాళ్లు తనను కాలో [illegible] ప్రవేశించమని చంపుతారు. [illegible] తనంలోనే ఉద్యోగంలో ప్రవేశించి [illegible] చంపుకొని దాస్యవృత్తి [illegible] అతనికి ఇష్టంలేదు. ఇంతే [illegible] కొక్కటి ఉంది; సుశీలను విడిచి కజన్మాంతం ఏకాకిగా ఉండవలసి వుంటుంది.

[illegible] ఉదయం సోమశేఖరంగారిని కలిసి ఆలోచించాడు. కాని ఆయన రెండు మూడేళ్లలో కొంతమార్పు చెందాడు. సుశీలను అప్పలనరసింహమునకు ఇవ్వనట్లును వేరేసంబంధము కుదిరినట్లును నిర్మొహమాటముగా చెప్పాడు. అక్కడ అతను ఒక్క నిముసమైనను ఆగక దారిలో సింహద్వారము [illegible] సుశీలతో రహస్యముగ ఏమో మాట్లాడి తనవసతికి చేరుకున్నాడు. ఆలోచనచే బ్రహ్మయ్యగారికి తనయభిప్రాయములను వెలిపుచ్చుచు ఉత్తరమును వ్రాసాడు.

బ్రహ్మయ్యగారు రంగమ్మగారు సెలవులకు కొడుకు యింటికి వస్తాడని ఉవ్విళ్లూరుచున్నారు. బి. యే., చదువుకున్న కొడుకు కుశీఘ్రజలాగున ఉంటాడని బ్రహ్మయ్యగారు అమితానందం పడుతున్నాడు. ఊళ్లోవాళ్లు కూడా రంగమ్మగారి అబ్బాయి అప్పలనరసింహం బి. యే., పరీక్షకు వెళ్లాడని విని వారి [illegible] ఒకడైనా ఇంగ్లీషుచదువులో పెద్దవా



"బ్రహ్మయ్యగారు ...శింగారుపడుతూ ఇంటిలోకివెళ్లి ఉత్తరంవిప్పిచూచేసరికి..."

ఉండగా పోస్టుజవాను ఉత్తరం చేతికందిచ్చాడు. కొడుకు దస్తూరిచూచి మనిషికి మారుగా ఉత్తరం వచ్చినందుకు శింగారుపడుతూ ఇంటిలోకివెళ్లి ఉత్తరం విప్పి చూచేసరికి యీ విధంగా ఉంది :

విజయనగరం.

ప్రియమగు తండ్రీ !

ఈ జాబులోని విషయములు మీకు ఆశ్చర్యమును విచారమును గొలుపవచ్చును. ని తుదివరకు ఓపికతో చదువ ప్రార్థితులు. సోమశేఖరంగారి కుమార్తైను ప్రేమించి వారు మీ కిదివరకు వ్రాసిన ఉత్తరము గ్రహించియేయుందురు. మీరు నన్ను ఇంటనుండిలేవనెత్తి హాస్టలులో ప్రవేశ

... నిశ్చయించినా... అని మీకు సమ్మ... కాని నాకు పూ... తెల్పియును. సుతు... పితృవాక్య పరిపా... ప్రథమకర్తవ్యమైన... స్వాభిప్రాయము... వాక్కునకువిరుద్ధము... నున్నపుడు మొదట... నినేయనుసరించవల... నని. లోకమున మహా... త్ములు చెప్పుచున్నారు. ఆకారణముచే మీమా... ట త్రోసిపుచ్చవలసి... చ్చినందులకు మిగుల... చారముగనున్నది. మా... నవుని జీవితమును తన... యరచేతిలో నిడుకొని ప్రపంచచక్రమును త్రి... ప్పుచున్న అదృష్ట దేవత మిగులచపలచిత్తురాలు. మొదటినుండియు సుశీలనునాకిచ్చుటకుసమకట్టిన సోమశేఖరంప్రము... ఖుడు ఏకారణముచేతనో ఆమెను పోలీకనికిచ్చుటకు తలంచెనట. కాని సుశీలకు మాత్రము నా యందలిప్రేమ చలించలేదు. అందుచే అనుకూలింపనిపరిస్థితులలోనుండి కృశించుటకంటె ఒకరి అపేక్ష మక్కరలేక మతాంతరులమై మాయభీష్టమును నెరవేర్చుకొనుటకు నేనును సుశీలయు నిశ్చయించినారము. జనకులగు మీకు సంగతి విశదీకరించియుంటిని. మీకును అమ్మకును వందనములు. క్షమింప వేడుక.

చిత్తగించవలెను,
అప్పల నరసింహం.

మద్దుమహంతి సీతారామశర్మ గారు

ఉ. క్షత పదవియం దెన్న కాలమున దీ, నావళి హింసించి నష్టఫలము
దారుణ్యమే శాశ్వతంబని నమ్మి క, న్గాన యొనరించు కార్యఫలము
ఆశాభరంబున ననకల రక్తాశ్రు, కలితుల జేసినకర్మఫలము
ఆచరింపగరానివా యెఱింగియుఁ గక్కుఱితిని గావించు దుష్కృత్యఫలము
చిన్నతనమాదిఁ జేసినవన్ని యిపుడు, దారుణాకారముల నూని కేరి మీఱి
కన్నుదమ్ముల కునుకు రాకగట్టుచుండి, నన్నుఁ గనుఁగొని బెదరించుచున్న వకట.


సీ. ఇపుడు పూనినశాంత మపుడే వహించుచో, నిట్టివిచారంబు పుట్టునొక్కొ!.
ఇపుడు కల్గినశక్తి యపుడే లభించుచో, నీవేదనాగ్నికిఁ దావు కలదె,
ఇపుడొదవినభక్తి యప్పుడే యేముచో, నీభయోత్పాతంబు లెడలకున్నె!
ఇప్పటిధర్మంబు లప్పుడే పలుకుచో, భావిదుర్యోగముల్ వాయకున్నె!
భక్తి, శాంతంబు, ధర్మానురక్తి, న్యాయ, మాదిగాఁగల్గుసుగుణంబు లన్ని యిప్పు
డలవడినఁ బాయునే కర్మఫలిత మాత్మ, సాక్షిగాఁ జూడఁ గపటవేషంబుగాక.

క. ఈమిథ్యాజ్ఞానం బీ, కోమలవర్తనము ప్రేక్షకుల "కీశేడు ని
ష్కాముఁ" డనుభ్రాంతి నిడినను, నామనమునఁ గల్గు బిగువు నాకుఁ దెలియదే!

మ. ధనసంపాదనమే ఘనంబనుచుఁ జిత్తంబందు యోజించుచున్
వనితాపుత్రజనంబె యాప్తు లనువి శ్వాసంబులోఁ గ్రుంగి; భూ
తనికాయంబె సుహృచ్చ యంబనెడు సూత్రంబు దొలంగించి; పా
వనమార్గంబుఁ ద్యజించి, తుట్టతుద కీ పాపంబె యార్జించితిన్.

ఉ. ఎందుల కీశ్వరుండు మృతి నేర్పడఁజేసెను జేసినాఁడెపో
యెందుల కీజరాభరము నింతద్రుతంబున నిచ్చె, నిచ్చెఁబో
డెందము ధర్మవర్తన దృ, ఢీకృతమూగతిఁ జేయకుండె నే
చందముగాఁ దరింతు భవ సాగరవీచికలందు గ్రుంగకన్.

సీ. గడన కల్గిననాఁడు కామించు బ్రియపత్ని, దూరానఁ గాంచియే తొలఁగుచుండెఁ
గామితంబులఁ దీర్చి ప్రేమించి పెంచిన, తనయులే వెగటుగాఁ దలఁచుచుండ్రి
సంరక్షణ మొనర్చి శాశ్వతంబనుకొన్న, తనువునఁ గల్గుసత్వంబు లుడిగె
భయముచే స్తోత్రముల్ పఠియించువారు నా, మ్రోలనే దూషింప మొదలుఁగొనిరి
కడకు నేనొనరించు దుష్కర్మఫలమె, విడువకను జుట్టుముట్టి నన్వెంబడించి
హృదయపీడన మిడుచుండె నదను నెఱిఁగి కటకటా! తాళఁజాల దుర్గతులఁ గూల.



మా వంటవాడు

[కల్పితకథ]

కొప్పర్తి నారాయణమూర్తి గారు, బి.ఏ., యల్.టి. [సాహితీ సమితి]

నాకూ నాభార్యకూ అభిప్రాయ భేదం కలిగే విషయాలలోకల్లా వంట బ్రాహ్మణ్ని కుదర్చడం అనేది ముఖ్యమైనదని చెప్పక తప్పదు. ప్రతిసందర్భములోనూ ఏకాభిప్రాయము కలిగివుంటే భార్యాభర్తలకు సంసారమంటే కొంతకాలానికి మొహం మొత్తుతుంది; తీపివస్తువులు అస్తే తినలేక పోవడమే దీనికి తార్కాణము. స్వానుభవముచేత ఈ రహస్యాన్ని కనిపెట్టిన వాడనవడంచేత నాకేమీ తోచనప్పుడు 'వంటవాడు దొరికితే మహా బాగావుండిపోను' ఇత్యాదివాక్యమొకటి నాభార్య చెవిని పడేలాగు అనేసి యేమీ యెఱుగనట్టు పడకకుర్చీలో పెదమొహం పెట్టుకొని రాబోవు ఉపన్యాసమునకు సిద్ధపడివుండేవాణ్ని. క్లబ్బులో బ్రిడ్జి ఆటకంటె వంటవాని యావశ్యకతనుగూర్చిన యుపన్యాసము ఆనందదాయకంగా వుండేది. ఇందుచేతనే క్లబ్బులో సభ్యత్వానికి కూడా రాజీనామా యిచ్చివేసినాను; సౌఖ్యమును అభివృద్ధి చేసుకొన్నాను.

మొన్న కొండపల్లి కేంపు(Camp)లో వుండగా ఒకరోజున నాభార్య తలనొప్పి చేత మూలుగుతూ పడుకున్నది. అప్పుడే పగలు పదిగంటలయింది. స్వహస్తపాకం చేసుకొనవలసివచ్చింది. పొయ్యి ముంటపెట్టడానికి కట్టె పుల్లలకోసం వెతుకుతూ, "వంటవాడువుంటే యీ అవస్థ పట్టకపోనుగదా!" అనుకున్నాను.

"ఇల్లు చెవికట్టుకు పోరినా మీరు విన్నారూ?"—అంది.

"వినకేం? మొన్ననే కాదూ నెల్లూరులోని నాస్నేహితునిపేర వంటవాణ్ని పంపమని వ్రాస్తే! నీకు చూపించే వుత్తరం పోస్టుకు పంపించానా!"

"ఆ, ప్రపంచకంలోకల్లా మీకాస్నేహితుడు దొరికాడు. ఎన్నివుత్తరాలు రాసినా లెక్కపెట్టడు!"

"లెక్కపెట్టక కాదు. అక్కడ అవసరం లేదుగదా అని నేనే గట్టిగా పంపమని వ్రాయలేదు."

"అవసర మేమిటి యిలాంటి వాటికి! మన పొరుగింటి దివాన్ గారింట్లో యేమంత అవసరముందని వంటబ్రాహ్మణ్ణి, వంటలక్కని కూడా పెట్టుకున్నారు. వారింట్లో జనం చూస్తే మొగుడు పెళ్లాము వెరసి యిద్దరు. ఇంకా ఆయనకు కాఫీ ఫలహారాలు అవసరమే లేదు. మీకు తోచకపోతే యెవరినయినా

అడగండి మనయింట్లో పని యెక్కువో దివాన్ గారింట్లో పనియెక్కువో!"

"మనిషివుంటే పనివుంటుంది యేమిటి గాని, నెలనెలాగా డబ్బు తెచ్చివేసుకోవడం నాకిష్టం లేదు."

"ఇలా కూడబెట్టే కాపురం ఇంతేమట్టు. ఏం తెచ్చారు. ఉన్నవాళ్లు తిని చచ్చారా? లేనివాళ్లు వస్తుంది చచ్చారా? ఏదీ లేదు. భగవంతుడు ఏమి రాశాడో అది జరుగక మానదు. ప్రాప్తం లేకపోతే వంటినిండా వేసి లైను రాసుకొని సముద్రపు వొడ్డున దొర్లినా గానీ ఒక్క రేణువైనా అంటుకోదు. మీరెంత తెస్తే ఎందుకు? సాహెబుకు ఎంతజీతమైనా బూబుకు కట్టుపోగులే!

"నాన్నా! తమ్ముడికి పోగులు ఇవేళ తెస్తానన్నావు, తేలేదేం?" అన్నది మాచిట్టి.

"పోగులూ లేవు బొగ్గులూ లేవు, కాస్సేపు వూరుకుందూ" అన్నాను.

"బొగ్గులు లేకపోతే కుంపటిలో పప్పు ఎలా వండుతావు?"

"నువ్వు కాస్సేపు నోరుమూసుకుందూ బతుకుతాను." అని విసుగుకుంటూ గావంచా నడుముకు గట్టిగా బిగించ బోతూవుండగా 'ఆ మూలసౌధంబునుండి' ఆరునొక్క-రాగం తగ్గుస్థాయిని వివిధసంగతులతో ఆలాపన వినబడింది. నాగుండెలలో రాయిపడింది. దీనికి తోడు మాచిట్టి, 'అమ్మని ఎందుకు ఏడిపించావయ్యా?' అంటూ చేతనున్న తిరుపతి చందనపు బొమ్మతో మోకాలి చిప్పమీద ఒక్కటి పెట్టింది. ప్రాణాలు కడట్టాయి. నేమీద చతికిల బడిపోయాను. ప్రాణం మళ్లీ చేరుకున్న తరువాత కుంటుకుంటూ వీధిగుమ్మంలోకి వెళ్లి ఎదురుగావున్న బీడీలకొట్టువాణ్ని పిలిచాను. అతను రాగానే రెండుముక్కలు ఒక కాగితముమీద రాసి 'ఈటెలిగ్రాము అర్జంటుగా పట్టుకెళ్లి రైలు స్టేషనులో యిచ్చిరా' అన్నాను.

"టెలిగ్రాం యెవరికి?" అంది ఒక గద్గదకంఠము.

"నెల్లూరుకే!"

"ఎందుకు?"

"ఎందుకింక? వంటవాడికే! సాయంత్రానికి జవాబువస్తుంది చూడు!"

"మీకున్న తొందర అవతలవారికి వుంటుందా యేమిటి?"

"జవాబుకు కూడా డబ్బు కట్టేశాను."

"అయితే జవాబు వస్తుంది, వంటవాడు లేడని!" అంటూ లేచి నేనున్న హాలులోకి వచ్చింది నాభార్య.

"అక్కడ లేకపోతే రేపు బెజవాడ వెళ్లి ఎవరినో ఒకరిని కుదిర్చి వెంటబెట్టుకు వస్తాను చూసుకో"

"ఆ! అన్నీ నిజమే!" అంటూ వంటయింట్లోకివెళ్లి వెంటనే పొయ్యి రాజవేస్తోంది.

చెయ్యి కాల్చుకోడం తప్పిందనే సంతోషంతో నేనూ పొయ్యివద్దకువెళ్లి పాకవిధాన కార్యక్రమములో ఉచితరీతిని పాల్గొన్నాను.

అప్పటినుంచి అలికిడయినపుడల్లా, శబ్దంవచ్చినపుడల్లా, కేకలయినపుడల్లా ఒకసారి వీధితలుపుతీసి వంటబ్రాహ్మణుకోసం ఎదురు చూసేది నాభార్య. ఆఖరుకు సాయంత్రం 4 గంటలవేళ జవాబు వచ్చింది నేను ఉత్తరం విప్పి చూస్తూవుండగా "నేను చెప్పినట్టేవచ్చిందా జవాబు?" అని అప్పుడే వేళాకోళం ప్రారంభించింది.

"కాదు. ఇవాళ బయలుదేరి వస్తాడట, వంటవాడు."

"నిజంగా?"

"నిజంగా కాకపోతే అబద్ధంగా అనుకున్నావా యేమిటి?"

"అయితే యిక్కడకెప్పుడు వస్తాడు?"

"పొద్దుటి బండిలో వస్తాడు."

"ఆరుగంటల బండిలోనా?"

"ఊఁ"

"ఊఁ యేమిటీ? సమంగా సమాధానము చెప్పలేరూ? నేనేం చెప్పినా యెప్పుడూ విసుకే మీకు" అని భజ్జున కలహారంగము నుండి నిష్క్రమించెను.

ఆరాత్రి నిద్రలో యెట్టాగో గడిచిపోయింది. మరునాడు ఉదయం ఆరుగంటలకు పూర్వమే కాఫీ అయినదని నాభార్య నన్ను లేపినది. కాఫీ త్రాగి రైలుస్టేషను కేసి చూస్తూ కూచున్నాము. చూడగా చూడగా రైలు వచ్చింది. చాలామంది జనం దిగారు. రైలువెళ్లి పోయింది. ఎవ్వరూ మాబసవద్దకు రాలేదు. నాభార్య మొగమున ఆశాభంగము స్పష్టపడుచున్నది. వంటవాడు రాకపోవుట కేమికారణ మున్నదా యని యోచిస్తున్నాము. రమారమి తొమ్మిదిగంటలయింది. ఇంక ఆరోజుకు వంటవాడు రాడని నా నిశ్చితాభిప్రాయమును సూచించాను. నాభార్య నిష్ఠూర్యమైన ప్రత్యుత్తర మిచ్చింది. దొండకాయ కూర చేస్తేనేగాని భోజనంచెయ్యనని మొండిపట్టు తీవ్రముగా ప్రకటించింది. ఆఫీసుకు వెళ్ళవలసి యున్నప్పటికిని త్వరగా వంటచెయ్యమని చెప్పడానికి నాకు నోరువచ్చిందికాదు.

ఇట్టి క్లిష్టపరిస్థితులలో మా కుటుంబములోని యావన్మంది పెనగులాడుకొనుచుండగా ఆ గ్రామపుచావడినుండివస్తూ ఒకమనిషి మమ్మల్ని సమీపించి.

"ఈయిల్లు ఎవరిది?" అని ప్రశ్నించాడు.

"మాదే" అన్నాను. పరధ్యాన్నంగా. ఈజవాబువలన తనజీవితపు సమస్య పరిష్కరింపబడినట్టుగా గంభీరమైన మందహాసముతో "అలాగటండీ" అంటూ నాప్రక్కను కైతాయించాడు. దర్జాలో తారతమ్యము గమనించకుండా నాసరసను చేరిన యీ మానవుణ్ణి కొంచెము చూడవలసివచ్చింది. తీరా చూస్తినిగదా, తాటిపండంత కడుపు, కుంభకోణంచెంబంత ముఖం,ముఖానికిసరిపడిననోరు, చెవులకు ఇత్తడివో బంగారపువో పోగులు, మోకాళ్లకు జానెడుపై కెగసియున్న గావంచా. ఇవి నాకు నవ్వుపుట్టించాయి.

"ఎవరయ్యా నువ్వు?"

"నాపేరు సర్వయ్య."

"అయితే బ్రాహ్మణేనా?"

"బ్రాహ్మణ్ణే గాని;........"

"అనుమానిస్తారేం? నీవాలకం చూస్తే యేదో నేరస్థుడవులాగ కనిపిస్తున్నావు." అని బెదరించాను.

"కాదండి, నేను దక్షిణాదిని ఒకరింట్లో వంటచేసేవాణ్ణి. ఆరునెలలు అక్కడ పని చేసినతరువాత వాళ్లు బ్రాహ్మణులు కారని తెలిసింది:..........అయితే మొన్న నెల్లూరులో ఒక వృద్ధవితంతువు ప్రాయశ్చిత్తం చేయించుకుంటూవుండగా నేనుకూడాస్నానం చేసి తడిగావంచా కట్టుకుని ఆవిడ ప్రక్కను కూర్చుని 'మమ' అనుకొన్నాను లెండి. అంచేత ఇప్పుడు నేను బ్రాహ్మణ్ణి అనే భావించుకోనవచ్చును."

ఈగ్రంథం వినేసరికి మా స్నేహితుడు పంపిన వంటబ్రాహ్మణు ఇతడేమోయని అనుమానము, భయము, ఆశ్చర్యము ఇంకా యేవేవో కలిగి నామనస్సులో దొమ్ములాడుచున్నాయి. మరికొంత ప్రసంగములో నా యనుమానము నిజమే అని స్పష్టపడింది. ఉదయం 6 గంటలకు రైలుదిగి మొగం కడుక్కోడానికి ఉత్తరేణిపుల్లకోసం తోటల్లోకి వెళ్లి తిరిగి తిరిగి అప్పటికి మాయిల్లు చేరుకున్నాడట. ఉత్తరేణిపుల్ల, లేకపోతే, ఉత్తవేలు- వీటితోనేగాని ఆయన మొగం కడుక్కోడట.

ఇలాంటి బ్రాహ్మణ్ణి చేర్చడం నాకాట్టే యిష్టంలేక అనుమానిస్తూ వుండగా తాను చిన్నప్పుడు కొన్ని కావ్యాలలో కొన్ని శ్లోకాలు చదివినట్లును, తరువాత పగటివేషగాండ్రలో స్త్రీవేషము వేసేవాడనన్ని, ఒకటి రెండుసార్లు భాగవతములో భామవేషానికి కూడా ప్రయత్నం చేసినట్లున్నూ చెప్పుకు వచ్చాడు. ఇతని వాలకంచూస్తే నాకుభయం వేసింది. కొన్నిచెప్పిపెట్టుకొన్న తిన్నగా భావించి నే నెవరో తెలియపరచి వేగంగా మడికట్టుకుని వంటచెయ్యమని చెప్పి లోపలకు తీసుకువెళ్లి "ఈయనే నెల్లూరు మిత్రుడు పంపిస్తా" అని నాభార్యకు యథావిధిగా తెలియపరచాను. ఉలిక్కిపడి నాభార్య తిరిగిచూసి తాను ఊహించిన సౌఖ్యమునకు ప్రారంభదశ ప్రాప్తించినదని సంతోషిస్తూ వంటింటి తలుపుగొళ్లెం వేసి హాలులోకివచ్చి బల్లమీదనున్న పూలు వుండ, పూలుకట్టేసూదులు చేతను ధరించి మందహాసముతో నాకేసి చూసింది. వంటవాడు వచ్చాడని నాభార్య సంతోషమునకు తృప్తిపొందనా? అపాత్రుడైనవంటవాడుదొరికినందుకు విచారించనా? ఇదంతా ఒక కథకు సరిపోయే మేటరు (Matter) అవుతుందని మాత్రము ఊహించాను.

ఎలాగయితే నేం ఆ పూట సర్వయ్య (శాస్త్రి) వంటచేసి పుణ్యంకట్టుకున్నాడు. నాకూ నాభార్యకూ ఒక్కసారే వడ్డించాడు. నాభార్య ఉత్తరవు ప్రకారం కాబోలు ప్రథమ అధ్యాయం ఉపక్రమించాను.

"ఏమయ్యా! పప్పులో ఉప్పు వెయ్యలేదేం?"

"కూరలో చూడండి"

కూర ఆరగించాను నవ్వుతూగా,

"ఇది చప్పగా చేయుస్తున్నావేం?"

"పులుసు కొంచెము వడ్డించండి"

పులుసు నాలుకకు రాసుకు నేటప్పటికి నాలిక చిల్లడిపోయింది, కళ్లంట నీళ్లు వచ్చాయి, గబగబ చెంబుడు నీళ్లు గొంతుకలో దిమ్మరించాను. పొలమారింది, ఊపిరి సలిపిందికాదు. నాభార్య అన్నం వదలిపెట్టి లేచింది; మాచిట్టి ఏడుపు సాగించింది.

మావంటవాడు నవ్వుతూ, "నేను చెప్ప లేదూ! ఒకదాల్లో ఉప్పో కారమో తక్కువయితే మరెందులోనో అవి కొంచెం జాస్తిగా వుంటాయని" అని మరికాస్త పులుసు వడ్డించాడు. ఆత్మారాముడు ఏడవకుండా, చేసిన నాల్గుపదార్థాలు సరియైన భాగాలుగా మిశ్రమంచేసి ఉండ్రాళ్లవలె ముద్దలుచేసి కళ్లు మూసుకొని ఒక్కొక్కటీ కష్టంమీద గొంతుకలో జారవిడిచాను. మాచిట్టి కేవలం మజ్జిగతోనే కడుపునిండా పట్టించింది. నాభార్య మాత్రం దొంగని తెలుసుకున్నట్టు మాట్లాడకుండా కొంతవరకు గుట్టుగా విస్తరి ముందు పనిచేసింది.

'మేవ్ మేవ్' మని అరుస్తూ అప్పుడే వచ్చిన పిల్లికి కాస్త అన్నం పెడ్దామని మాచిట్టి వంటవాణ్ణి కొంచెం అన్నంపెట్టమంది.

"ఇంక అన్నంలేదు" అన్నాడు చల్లగా.

ఆర్థికపరిస్థితుల ననుసరించి అన్నం లేదన్నాడేమో యని, "కాస్తపెట్టు, మునిగి పోలేదు" అని నేను హెచ్చరించాను. ఒట్టి అన్నం తపేలా తెచ్చి నాయెదుట పడేసి మెతుకులు చెల్లాచెదరుగా వ్యాపించినట్లు మున్ముందే విరిగిపోతాను. నేను తీక్షణంగా అతని కేసి చూశాను.

"బియ్యం కొద్దిగా వున్నాయి, రేపటికి చాల్తాయో చాలవో అని కొంచెంగా పెట్టాను" అని తనచర్యను నైపుణ్యముతో సమర్థించుకొనినట్లు భావించి పొట్టమీద రెండు అరచేతులను పరచి తడుముకొన్నాడు.

అయితే, ఏకేదీ అన్నం?"

"మళ్లీ వండుతాను" అన్నాడు మామూలుగా.

ఇంతట నాభోజనం ముగియడంతోనే పడకగదిలోకివెళ్లి తాంబూలం వేసుకుంటున్నాను. నాయోచనఅంతా వంటవానిమీద నే వుండడంచేత అతడేమిచేస్తున్నాడో చూడడానికి వంటయింటికేసి వెళ్లాను. తణుకులో వెదురుతడికలను వేసి వొళ్లురాచుకొను గేదెలాగ, సున్నం ఊడిపోయిన గోడభాగానికి వీపుప్రయోగించి రాపాడుతున్నాడు, సర్వయ్య. ఇప్పట్టె పరికిస్తినిగదా, వీపునిండా పోలీసువారి పాదరక్షల దిగువతోలుఅట్టఅంత దళసరిని అరవిందము (తామర) పూర్తిగా అంకురించడం కనిపెట్టాను.

"ఓరి నీతామర బంగారంగాను, ఇంతవుం దేమిటయ్యా!"

"ఈ తామరంతా బంగారం అయితే, ప్రజలు నన్ను బతకనిస్తారా!"

"దానికేదో మందో మాకో తగలెయ్యకూడదూ? కొత్తిమిరి వంటినిండా పెంచుతున్నావే!"

"అప్రయత్నం వచ్చిందండి. కార్యం అంతా దగ్గరకు వస్తూవుంది."

"ఏంకార్యం?"

"భార్య పెద్దమనిషి అయి నాలుగేళ్లు అయింది. కార్యం చేసుకోమని మావాళ్లు పంపుతున్నారు. ఈతామరకూలాన్ని నాశనం చేసుకోవలసి వచ్చింది."

"ఓరి పిచ్చిగా! ఏచరిత్ర చాలావరకు పరిశోధించవలసివుందే! ముందు వంటచేసుకో తరువాత మాట్లాడదాం" అని అతన్నిపొయ్యి దగ్గరకు ప్రోత్సాహపరచి పంపాను. నేను పచారుచేస్తూ అతనిచేష్టలు పరిశీలిస్తున్నాను.

ఇదివరలో నీళ్లుపోసి ఆరిపినకట్టెలను నాల్గుతగిలించి బుడ్డెడు కిరసనాయిలో వాటి శిరముల కభిషేకముచేసి అగ్గిపుల్లగీసి వాటికి సమర్పించాడు. సహజ వాసన వెదజల్లుచు కిరసనాయిలు ప్రజ్వలించింది. బియ్యంకడిగి పొయ్యిమీదపెట్టాడు. ఇంతటిలోకే పొయ్యిలో మంట ఆరిపోయింది. చాలాసేపు ఊదాడు, విసిరాడు; మధ్యమధ్య మంట అందుకొన్నప్పుడు శ్లోకాలు, పద్యాలు, హరికథలలో వచనాలు రాగధాటీని పఠించేవాడు. (ఈబ్రాహ్మడికి సాహిత్యంలో కాస్తప్రవేశం వుందని నమ్మవలసి వచ్చింది.) నాలు గయిదుసార్లు మూతతీసి చూశేడు. కొంతసేపటికి ఆగంజి వార్చి విస్తట్లో కుమ్మరించాడు. మిగిలిన పప్పు, కూర, పులుసు ఒక్కసారి వేసుకొని అన్నీ ఉడకీఉడకని బియ్యంతో కలిపేసి కమ్మనైన్లలో పెట్టిచేసే మిఠాయిసున్ని వుండలంత ముద్దలుచేసి బహుకష్టంతో కటుకుకటుకుమనిపిస్తూ నములుతున్నాడు. అప్పుడప్పుడు పరమాత్రుప్తికై కళ్లు తిప్పుకొంటున్నట్లు బుసకొట్టేవాడు.

"ఇదేమిటయ్యా! బియ్యమే నములుతున్నావు!" అన్నాను.

"ఎంతనేపటికీ ఉడక్క నాప్రాణాలు తీశాయి; వీటిప్రాణాలుతియ్యక నేనూరుకుంటానా? వీటికి శాస్తియింతే కావాలి!" అని శక్తికొలది కంఠం సవరించుకున్నాడు.

"బలేవాడవురా! బాబూ;" అని ప్రఖ్యాతివహించిన వెంకటరమణయ్యగారి వెక్కిరింపును అనుకరిస్తూ నవ్వాను.

అప్పటికప్పుడే 12 గంటలు దాటడంచేత వంటవాణ్ణి విడిచిపెట్టలేకపోయినా ఆఫీసుకు పోయాను. అక్కడ పనియేమీ తోచిందికాదు. మూడుగంటలకే అరడజను స్నేహితులతో యింటికి వచ్చేశాను. వాళ్లనందరినీ బిరాచీమీద కూచోమనిచెప్పి నేను వంటింటిదగ్గరకు వెళ్లాను.

"ఏమే! త్వరగా ఏడుగురికి ఫలహారం కాఫీపంపించు"

"ఫలహారం చేయలేదట."

"ఏం?" అన్నాను తీవ్రంగా సర్వయ్యకేసిచూసి.

"ఎక్కడా పప్పు రుబ్బలేదు. నే నేం చెయ్యను? బాణలి గంటనేపటినుంచి కాల

"ఓరి .... మండిపోను!" అని మనసులో అనుకొని ఇక్కడ [illegible] చూసే టప్పటికి [illegible] రోజులలో చుట్టపక్కల [illegible] వాళ్లే కొంత పల్లిలో రంగువేయించుకుని [illegible] రైలు మీద స్వగ్రామములకు [illegible]. ఈ పులివేషం చూడడంతోనే [illegible] చేతగొట్టుకున్నాడని [illegible].

ఎలాగైనా వీణ్ణే వొదుల్చుకుందామని సంకల్పముతో బెజవాడకు టిక్కట్టుతీసి వచ్చే [illegible] రైలు [illegible]. ఆగడిలో వున్న వాళ్లకి [illegible]. రైలుకదలింది. [illegible] ఇంటికి పోయాను.

వంటవాడు ఏమయినాడని నా భార్య నన్ను అడగనూలేదు; నేను చెప్పనూలేదు.

నాటిమొదలు నేటివరకు వంటవాళ్ళ ప్రస్తావన మాయింట్లో రానేలేదు. ముందు మాట చెప్పలేను

కవిజీవితము

కె. అన్నమరాజ శర్మ గారు

కవి కుమారుండనై పుట్టు కారణమున
సతతపరిణామకాల [illegible]
స్వీయజీవిత కావ్యకర్తృత్వవృత్తి,
కాలిచిన్నెల ముద్రించి కడచుచుందు.

శర్వరీస్వప్నబంధంబు సడలిపోవ
నలరినవ్వులు మోములం [illegible]
విచ్చుమొగ్గలనైక్యమై వేగుజాము
పాడుచుందును లీల విభాతగీతి!


శ్వసనసంచాలనమున కిసాలయములు
గుసగుసలుపోవ నొంటిమై కూరుచుండి
హృదయకావ్యంబు నొకమాఱు విప్పిచూతు
వింతలగు తత్ప్రబోధముల్ వినెదు వేడ్క.

సమయతూలిక స్వర్ణరసంబు గూర్చి
పశ్చిమాశను జిత్రముల్ వ్రాయువేళ,
స్వప్నసీమకు కుసుమగుచ్ఛములుపోవ
చెప్పరానివియోగముం జెందుచుందు.

శ్యామలాకాశ[illegible] నిశ్శబ్దరాత్రి
గ్రాలుభావోదయము నరికట్టలేక
ప్రకృతి విన[illegible] కంఠనిస్వనముతోడ
స్వప్నదేశవాసులకు నుపన్యసింతు.

నరకమో త్రిదినంబొ మరంబునందె
భావనంవేగమహిమచే బహుళగతులఁ
బ్రతినిమేషంబు జీవితవార్ధిఁ గనుచు
దుఃఖసమ్మదబాష్పముల్ తొలకరింతు.

"వల్లకీగానము"



పరీక్ష

తెన్నేటి వెంకటరామమూర్తి గారు

౧

నేను చెన్నపట్నంలో పట్టపరీక్షక్లాసులో చదువుతూన్నపుడు జరిగినవిషయము. అప్పటికి నా కింకా పెళ్లి అవలేదు. చాలా సంబంధాలు వస్తూన్నవి. మావాళ్లు పదేపదే నాకు జాబులు వ్రాస్తూండిరి. కాని నాకు మాత్రము విద్యపూర్తి అయేదాక వివాహము చేసుకోవాలని లేదు. మరొక్కసంగతి కూడా ను: నాకుమాత్రము పూర్వీకులపద్ధతు లీవిషయములో ఏమీ నచ్చలేదు. నచ్చలేదని అనహ్యము లేదుగాని, అట్లాగా పెళ్లిళ్లు చేస్తున్న వారిని చూస్తే జాలివేసేది. దేశములో సంఘసంస్కరణము చాలాకావాలని తలచేవాడిని. రోజూ నా కివే ఆలోచనలు. రోజూ మా వాళ్లు ఏదోఒక సంబంధము గూర్చి వ్రాస్తూనే యుండేవారు. ఎన్నియో సంగతులు వ్రాసేను; ఇప్పుడు చేసుకోనన్నాను; విద్య పూర్తి కావాలన్నాను; ఇతరదేశాలు తిరిగిరావాలన్నాను; పెద్దపిల్ల కావాలి; తగిన విద్య, కుటుంబగౌరవము, కలిగియుండాలి; పిల్ల గుణవంతురా లని నాకు బోధపడా లన్నాను. ఏమన్నాగాని ఏదో తగిన సంబంధము చూచి యీ మాఘమాసములో వివాహ మాడక తప్పదని మాఅమ్మ గట్టిగా పట్టుపట్టింది. మా అమ్మఅంటే నా కతిప్రేమ. ప్రేమయే కాదు అతిగౌరవము కూడాను. ప్రేమచేతనైతేనేమి, గౌరవముచేతనైతేనేమి, ఆమెను సంతోషపెట్టుదామనే యుద్దేశముచేతనైతేనేమి, ఈ యేడు పెళ్లి చేసుకుందామనే నిశ్చయించేను. చెన్నపట్నంలోనే యొకసంబంధముంది. పిల్లకి 15 ఏండ్లు వుండునట. స్కూలుఫైనలు చదువుతూంది. తండ్రి ప్లీడరు. వారు చాలాతొందరపడుతున్నారు. వచ్చి చూసుకోమని మావారికి చాలామార్లు వ్రాసిరి. అయినా నేను మాత్రము తగినపరీక్ష చేసి, నాకు యిష్టమైతేనే కాని వివాహమాడడానికి నిశ్చయించుకోలేదు. ఇంకొకవిషయము కూడాను. ఆడవారికి తగినస్వేచ్ఛ యిచ్చి వారలకు మనపై వలపు కలిగినపుడే వివాహము సంభవమని యెంచేవాడిని.

౨

నేను ఆరోజే పిల్లని చూడ్డానికి వెళ్లటానికి నిశ్చయించుకున్నాను. సాయంకాలము 4 గంటలకల్లా మామూలుకన్న ఎక్కువగా 'టాయిలెట్టు' చేసుకుని, తగినదుస్తులు ధరించి బయలుదేరాను. నా కేవేళైనా ఏకారణము చేతైనా 'టెన్నిసు' మానీటమంటే అతి కష్టముగా వుండేది. అంచేత 'బేటు' కూడ పట్టు

...క వాళ్ళింటికి వచ్చాను. మా హాస్టలుకి [illegible] దూరము లేదు. [illegible] ...లు వుండవచ్చును. అందేత నడిచే వెళ్లాను. తలుపు తీసివుంది. సావిడిలో చాలా కుర్చీ లున్నాయి. వీధిగుమ్మముకు ఎదురుగా ఒకగుమ్మ ముంది. దానికి చేతితో అల్లిన తెర వుంది. సావిడికి ప్రక్కగా ప్లీడరుగారి ఆఫీసు గది. నేను వెళ్లేసరికి సావిట్లో ఎవరో అతిమాధుర్యముగా పాడుచున్నారు. నేను వెళ్లటమా మానటమా అని సంశయము కలిగింది. ఎవరైతేనేమి? నేనెందుకు వెళ్లకూడదు? ఒకవేళ నేను చూడబోయేపిల్ల అయ్యేవుండకూడదా! అయితే నేను వచ్చినపని మరీ సులభసాధ్యమగు' నని ఆలోచించి గబగబ లోపలికి వెళ్లి కుర్చీలో కూర్చున్నాను. ఆపె కూడా పాటపాడుతూనే ఒక్కమారు నావైపు దృష్టి ప్రసరించి మళ్లీ తనరాగ మెత్తుకున్నది. ఆపిల్లకు 16 సంవత్సరములు వుండవచ్చును. ఆ మొగము చూడ కొంచెమూ [illegible]నే వుంది. ఇంతపెద్దపిల్ల [illegible] కాదని నిశ్చయించుకున్నాను. ఒకేదృష్టిగా చూస్తున్నాను. నాడు తలంటి నీళ్లుపోసుకుని వుండవచ్చును. నూనె రాసి దువ్వుకోలేదు. కొన్ని ముంగురులు ఫాలభాగముపై పడుతున్నాయి. జడ సగమువరకు అల్లి వుంది. ఆవిగ్రహము యింకా నాకళ్లముందు కట్టినట్టు వుంది. ఇట్లా ఏకదృష్టితో యింకెవరినిచూచి ఎరుగను. అసలు నాకు ఆడవారిని చూడ్డానికిగాని, వారితో మాటాడ్డానికిగాని సిగ్గు వేసేది. కాని నేడుమాత్రము దృష్టి త్రిప్పుకోలేకపోయాను. చాలామార్లు ప్రయత్నించాను. ఇంతకు ఆమె ఎవరిసౌభాగ్యమోకదా! ఇట్లా నేను

“నాన్నగారింటివద్ద లేరండి”

[illegible]ధ్యానముతో వున్నసమయములో ఆమె పాట ముగించివేసి 'నాన్నగారింటివద్ద లేరండి' అనుచు ముద్దు పలుకులు పలికేసరికి నాకు తెలివివచ్చి నేను చేసినతప్పు తెలిసికొన్నాను. ఇట్లా పరస్త్రీ ఎదుట కూర్చుంటమే కాక వచ్చినపనియైన చెప్పకపోవటము చాలా పొరపాటని అనుకున్నాను.

'పోనిండు, నాన్నగారు ఎప్పుడు వస్తారు?' అని అడిగాను. 'యింకా గంటకుగాని రారు. ఏమైనా పని యున్నయెడల కూర్చొనుడు. కాకపోయిన మీపేరు వ్రాసియిచ్చిన నేను యిచ్చివేయుదును.' అనడముతో నేను ఒక కాగితముమీద నాపేరు వ్రాసియిచ్చాను. కాని, ఏమో నాకే అదేమి అంతమంచిపనిగా తోచలేదు. 'పోనిలెండు; యిట్లా యిచ్చివేయుడు. నేనే రేపో ఎప్పుడో వస్తాన'ని చెప్పి దగ్గిరకు వెళ్లెను. అప్పుడే నాపేరు చూచినది. ఇంతకుముందే తండ్రి యింటిదగ్గిర చెప్పియుండవచ్చును. ఎందుచేతనో కాని చిరునవ్వుతో 'సరే' యని లోపలికి వెళ్లిపోయినది. యింకాకొద్దికాలు ఆమెతో సంభాషించుదామని కుతూహలము మున్నదిగాని ఆపె ఏమనుకొనునో అని భయపడి వూరుకున్నాను. అయినా కొద్దిగా ధైర్యముచేసుకుని 'మీ అమ్మగారున్నారా!' అని అడిగేను, 'యింట్లో పనిచేసుకుంటూన్నారు. పిలవనా!' అనేసరికి 'వద్దులెండు' అని ఎలాగో చెప్పేను. అప్పుడే ఆపె లోనికి వెళ్లటానికి ప్రయత్నించడము చూచి నేను తొందరగా 'మీచెల్లె లున్నదా? అన్నా, రెండునిముషాలు అల్లావుండి పోయి చూచివస్తానని లోనికు వెళ్లిపోయింది. అప్పుడు నాపొరపాటెన్ని ఒకటొకటి జ్ఞప్తికి వచ్చాయి. నన్ను చూచి ఆమె ఏమనుకుంటుందో అని చాలా విచారించేను. ఏమైనా సరే, యింకఅక్కడ వుండడము మంచిదికాదనిమొంచి వీధిగుమ్మముదాకా వచ్చాను. కాని నాకు పైకిపోటానికి కాళ్లు రాలేదు. ఆమె కనుక్కొని వస్తానందికదా ఎందుకు వుండకూడదని మనస్సుకు సమాధానము చెప్పుకున్నాను. యింతలో ఆమెవచ్చి యింకా 'యింటికి రాలే'దన్నది. 'రేపుసాయంకాలము వస్తానని మీ నాన్నగారితో చెప్ప'మని అక్కడనుండి వెళ్లిపోయాను!

3

ఇంకా 5 గంటలు అయినా అవలేదు. అయినా ఆవేళకి టెన్నిసుకి పోటానికి మనస్సు సరిగాలేదు. తిన్నగా నాగదికే పోయాను. తలుపు లోపలగడియ వేసుకున్నాను. పరుపుమీద పడుక్కొని నేనుచూచినపిల్లనుగూర్చియే ఆలోచిస్తున్నాను. నాకు మరేమియు తోచలేదు. నేచేయుచున్నది న్యాయమా అనిమైనా తెలియడానికి వీలు చిక్కలేదు. 'ఆపిల్లకి, వివాహము అయివుండదేమో!' ఇది ఒక భ్రమ. చెల్లెలికి వివాహప్రయత్నములు జరుగుటేమిటి? పెద్దదానికి వివాహము జరుగకపోవటము అసంభవముగా తట్టింది. ఇంతకుచెల్లెలుమాత్రము యింతసుందరముగా ఉండకూడదా యేమిటి! ఏమో? నేనుజూచినమూర్తియే పెళ్లికూతురు కాగూడదా యేమి!

కాదని నిరూపణ ఏది? ఇది ఒకవేళ క్షణిక ప్రేమ లాగే వుంది. అయితే నేను ఏమి చేసేదే!

ఇంతలోనే కలిసి వచ్చింది. నాకు కలిగిన భావములు ప్రథమ సందర్శనమునందే కలిగిన వలపుగా నిశ్చయించేను. అందుచేత అది నిజమైన ప్రేమ కాదనియు తగినంత పరీక్షచేయాలనియు స్ఫురించింది. "ఇంతకు ఆమె కూడా నన్ను ప్రేమించవలదా? ఆమెకు నాపై వలపు కలుగవలదా? లేదా ఏమి?"

రాత్రి అప్పుడే 7 గంటలు అయింది. వెంటనే భోజనానికి పోయాను. రాత్రి నిద్దుర లేదు. ఈతలంపులే. పొద్దున్న బడికి పోయానుగాని పాఠము లేమీ తలకెక్కలేదు. గంటసేపు ఎట్లాగో బడిలో కూర్చున్నాను. ఇక లాభము లేదని యింటికి వెళ్లిపోవచ్చాను. సాయంకాలము 4 గం. దాకా ఎట్లాగో గడిపేను. అప్పుడు బయలు దేరుదామనుకున్నాను గాని వాళ్ళెప్పుడు వుంటారో వుండరో అని చెప్పి యింటికి టెన్నిసుకి పోయాను. 6 గంటలకి వెళ్లడానికి నిశ్చయించాను.

౪

కమలని తీసుకువచ్చారు. లోపలకుర్చీలో కూర్చున్నాను. ప్లీడరుగారును నా ప్రక్కనే యున్నారు. తల్లి కూడా ఎదురుగుమ్మముదగ్గిర ఒక కుర్చీలో కూర్చున్నది. ప్రక్కన కొద్దిగా కిటికీలో కమల నిల్చున్నది. కమల రాగానే నిశ్చేష్టుడై పోయాను. నిన్న జూచిన పిల్లయే అనుకున్నాను. కాదు. ఆమెకన్న ఒకయేడాది చిన్నదై యుండవచ్చు. నిన్న జూచిన పిల్లకి ముందు పళ్ళు లేవు. మొగము మీద పక్షిలాగు ప్రాకినట్టు ఏమియు లేదేమో! అయినా యుక్తవయసు రానందున అంతగా కానరాదు. ఈమె కొద్దిగా నల్లనముగా ఉందేమో అనిపించింది. కమల నన్నంతతీక్ష్ణముగా చూడలేదు. సిగ్గుచేతనో ఏమో మొగము వంచుకుంది. నేను వచ్చేటప్పుడు ఎన్నో ప్రశ్నలు వేద్దామనుకున్నాను. కాని యిప్పుడు నాకు చాలా సిగ్గేసింది. నిన్న చూచినపిల్లనుగురించి అడుగుదామని నాలుగైదుసార్లు ప్రయత్నించేను. కాని బాగుండదేమోయని మళ్లా ఊరకుండేవాణ్ణి. బడికిపోయి ఏదయో కారణముచేత రాలేదో, లేక యేసినిమాకు వెళ్లినదో యని యెంచేను. చూచుకోడమైనది. కమల లోపలికి వెళ్లిపోయింది. తరువాత అరగంట సేపు దాక ఏమేమొ మాట్లాడుకున్నాము.

నేనూ యింటికి బయలుదేరాను. ఇల్లు చూడ్డానికి లోపలికి రమ్మన్నారు. నే జూడబోయినపిల్ల తాంగి ఆలో నెక్కడైన ఉన్నదేమో అన్న యనుమాన మింకను నాలో వదలలేదు. 'సరే' అన్నా. ఆయిల్లంతా చూచాను. ఎట్టకేలకు బయలుదేరి బయటకు వచ్చేస్తున్నా. గుమ్మముదగ్గిర కమల కనబడ్డాది. అక్కడ యింకెవ్వరూ లేరు. ధైర్యము చేసుకుని "మీఅక్కయ్య ఏదీ" అన్నా. నన్ను చూడకుండానే ఒకనవ్వు నవ్వింది. నేను మాత్రము చూచాను. నాకు చాలాకష్టమనిపించింది. ఇంక కమలమీద ఏమాత్రము మనస్సు పోలేదు. అయినా నాప్రశ్నకు జవాబుకోసము వేచియున్నాను.

'శ్యామల సినిమాకు వెళ్లినది' అనుచూ ఒంటరిగా దొరకునా. ఏలకదో? ఒకవేళ సినిమాకి వెళ్లినది. చెల్లెలి దానికన్న ఒంటరిగా ఉన్నాననిపించుట భావ్యము



"మీ అక్కయ్య ఏదీ!" అన్నా.

ఎక్కువే తెలిసింది. ఇప్పుడు కమలని చాలా మెచ్చుకున్నాను. 'శ్యామలా!' ఆహా, ఆపేరు నుచ్చరించుట ఎంత ఆనందముగా ఉన్నది. శ్యామలకొరకై సినిమాకు నేనుకూడా బయలుదేరాను.

౫

అప్పుడే వారమురోజులు గడచినాయి. మళ్లీ వాళ్లింటికి వెళ్లడానికి సందర్భము కుదురలేదు. పనిలేకుండా పదేపదే వారింటికి వెళ్లటము బాగుండదనుకున్నా. కాని నామనోవేదనకు అంతములేకుండా అయిపోయింది. ఇంతకు కమలపై నాకు యిష్టము లేదు కదా, శ్యామలనే అడిగేద్దామనుకున్నా. కాదేమో? కాని, ఏదో ధైర్యముచేసి పలకరిద్దామనుకుంటే నాప్రేమ నాదరించునను నమ్మకమెక్కడ! అయినను మొండి ధైర్యముతో సాయంకాలము వాళ్లింటివైపు వెళ్లాను. అప్పుడే, ఎవరో సావిడిలోనుంచి ఆఫీసుగదిలోనికి వెళ్లారు. శ్యామలే అనుకున్నాను. దైవము నాయందు వుందేమో! అదృష్టవశాత్తు ఏ శ్యామలయొక్క దర్శనమైన లభించదేమో యని సందియపడిన యీ శ్యామలామూర్తితో సంభాషణకు కూడ సమయము కూడునేమో! సరియేయని చటాలున లోపలకు వెళ్లి గదిలోనికి చూచాను. శ్యామలే.! ఒళ్లు పులకరించినది. అప్పుడే లజ్జ

యములు నన్నావేశించినవి. నోటిమాట రాలేదు. నన్నుజూచి ఆమె లోపలికి వెళ్లిపోయిన దేమో అనుకున్నా? కాని నేను గుమ్మమునకు ఎదురుగా నిల్చున్నాను. నేను యింతలోనే ఒక అడుగు ముందుకువేసి ఆ కోమలి హస్తమును గ్రహించాను. అప్పుడు నా మొండిధైర్యమే. మోహావేశము చేయునను. నా కప్పుడు యుక్తాయుక్త వివేకముండదని ఎవరంటారు? కాని, అంతలో మరొక్కసంగతికూడాను. ఏమూర్తి కొరకై యిన్నాళ్లు నిద్రాహారములు లేక నిరీక్షించి యుంటినో యాసుందరవిగ్రహము నా యెదుటబడ్డప్పుడు,—నాయెదుటనిల్చుటేకాదు— నన్నుజూచి నాపై తననిర్మలదృష్టి ప్రసరింపచేసి నన్నానందములో ముంచివైచి, ఒకచిరునవ్వు నవ్వేసరికి— నే జేసినపని తప్పు అని ఎవరైనా అంటారా అనిపించింది. అయినా నాకు మాత్రము భయమువదలలేదు. ఇంకా ఏమని నిందించునోయని అట్లా నిల్చునే ఉండిపోయాను. 'నాభాగ్యలక్ష్మివి కావాలె' అన్నాను. తన చేయివిడిపించుకొని కొద్దిదూరముగాపోయి నిల్చుంది. 'పరస్త్రీనిట్లు ముట్టుకొన వచ్చునా? మా నాన్నగారితో చెప్తా'నని మందలించినది. కాని తీవ్రభావములేదు. ఒళ్లుజల్లుమని కంపించింది. శరీరమెల్లయు చిరుచెమటలు పోసినవి. నేను చేసినతప్పు నాకే తెలిసినది. ఆమె పరస్త్రీయా? అయ్యో! ఎంతఘోరపాపము చేసితిని. అచ్చటబల్లపైకివంగి 'శ్యామలా! నేను తప్పు చేసితిని. నాతప్పు క్షమింపవా' అని అతిదీనముగా అడిగాను. ఈమాటలు ఆమె హృదయమును కలచివేసినవి. మొగమున ఒక్కమారుగా కళ పోయినది. తానేమో మహాఘోరము చేసినదానివలె బెదిరినది. కంటినుండి రెండు వేడి చుక్కలుకూడా పడినట్లు గ్రహించినాను. తనపైటకొంగుతో మొగముతుడుచుకొన్నది. ఏదియో చెప్పబోయినది. నన్ను నేను దూషించుకున్నాను. నాకింకఅక్కడ నుండబోని ధైర్యము లేకపోయింది. తటాలున తిరిగి వెళ్లిపోయి వచ్చుటకు బయలుదేరాను. అప్పుడే ప్లీడరుగారు లోనకు వచ్చి తిన్నగా యింటిలోనికి వెళ్లిపోనారు. నేనుమాత్రము ఒకప్రక్కగా ఒదిగి ఆయన వెళ్లిపోగానె నా గదికి వచ్చివేశాను అహా, నా కింక సుఖమే లేదనుకున్నాను. ఈజన్మములో శ్యామలను జూచుభాగ్యము కలుగదనినిశ్చయించుకున్నాను. అంతలో మేఘములు ఆకాశము నావరించుకొన్నవి. రాత్రెల్లయు హోరుమని వాన కురియుచుండెను. ఆలోచనాసముద్రతరంగములలో బడి నేను కొట్టుకొనుచుంటిని.

౬

వాన తగ్గినది. ఆ మేఘమండలములో నుండి యొకగొప్పతేజస్సు వెలువడినది. సూర్యభగవానుడే! లోకైకరక్షకుడే! ఏమీ? మహాఘోర రాక్షసులవలె నాకాశమంతయు నావరించిన మేఘముల మధ్య తేజస్సు ఎట్లు దాగినది? నా యీ దుఃఖములుగూడ అంతఆనందదాయకముగాఅంతమగునేమో! యిదియొకవెర్రి ఆశ. అయినను ఆశకు అంతము లేదుకదా? ఆశయే నాకా మహాపట్నములో తావునిచ్చినది. నాయాందోళన కింకను మేరలేదు. యింతలోనే తలుపు ఎవరో తట్టినట్టయినది. ప్లీడరుగారే. కన్నులుచీకట్లుక్రమ్మివేయుచున్నవి; మేనినిండ చెమటలు క్రమ్మినవి; గుండె దడదడ కొట్టుకొనసాగినది. తండ్రితో చెప్పివేసినది. చెప్పక యుండునేమో! కాని పాపమాపె చేయునదేమి? తండ్రిగారు ఆసమయమునకే రావలెనా? తనకూతురితో పరపురుషుడొకడుండుట ఆయన గ్రహించియేయుండును.

